జర్నలిస్టుగా....ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకొచ్చి వాటి పరిష్కారానికి కృషి చేయాలనుకుంటున్నారా ?

విలువలతో కూడిన జర్నలిస్టుగా...

ఆత్మగౌరవంతో పాత్రికేయుడుగా సాగాలనుకుంటున్నారా...?
ప్రభాత గమనం తెలుగు దినపత్రిక మీకు ఆహ్వానం పలుకుతుంది. ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన విలేకరులు వెంటనే సంప్రదించండి. ఫోన్ : 7780470374

TELTEL/2022/83842

PRABHATA GAMANAM

# ప్రభాత గమనం

తెలుగు దినపత్రిక

గురువారం 02, ఏప్రిల్ 2026 | వరంగల్ | సంపుటి :04 | సంచిక :199 | పేజీలు :4 | వెల. 3/-



- 13 ఏళ్ల సర్వీసు ఉన్నా దళిత ఉద్యోగిపై వేటు?
- కుల వివక్షతో పైఅధికారి వేధింపులు
- అంటరాని వాడిగా చూస్తూ విధుల నుంచి తొలగించాడని బాధితుడి ఆవేదన
- దళితుడిగా పుట్టడమే నేను తప్పా?
- 13 సంవత్సరాలుగా ఇక్కడే పనిచేస్తున్న
- ఎప్పుడూ లేనిది ఇప్పుడే నా వల్ల సమస్యలు వస్తున్నాయా?
- కాళ్లు పట్టుకున్నా కనికరించలేదని కన్నీటి పర్యంతం
- పైఅధికారి తీరుపై మండిపడుతున్న ఉద్యోగులు

2



## నేషనల్ పవర్ గ్రిడ్ లో

# కుల చిచ్చు..

దేశం శాస్త్ర సాంకేతిక రంగాల్లో దూసుకుపోతున్నా, అగ్రరాజ్యాల సరసన నిలుస్తున్నా.. కొన్నిచోట్ల ఇంకా కుల వివక్ష అనే భూతం రాజ్యమేలుతూనే ఉంది. సమానత్వం కోసం రాజ్యాంగం కల్పించిన హక్కులు అటకెక్కుతున్నాయి. మేడ్చల్ జిల్లా ఘట్ కేసర్ ఎంఎంసి సర్కిల్ పరిధిలోని ఘనపూర్ నేషనల్ తెర్మల్ పవర్ గ్రిడ్ కార్పొరేషన్ (ఎన్ టి పి సి)లో వెలుగుచూసిన కుల వివక్ష ఉదంతం ఇప్పుడు స్థానికంగా సంచలనం సృష్టిస్తోంది. 13 ఏళ్లుగా నమ్మకంతో పనిచేస్తున్న ఒక దళిత ఉద్యోగిని, కేవలం కులం పేరుతో వేధిస్తూ విధుల్లోంచి తొలగించారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. — వరంగల్ బ్యూరో, ప్రభాత గమనం



3

## మూఢనమ్మకాలను

# రూపుమాపాలి

- కేసముద్రం ఎస్ఐ-2 నరేష్
- పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ కళాజాతి ప్రదర్శన

# గ్రామసభలకు అన్ని ఏర్పాట్లు..

- మార్చి 6 నుంచి 15 వరకు పరిశుభ్రత..
- ఏప్రిల్ 6 నుంచి 11 వరకు ఆరోగ్యం...
- 13 నుంచి 18 వరకు రోడ్డు భద్రత అరైవ్ అలైవ్
- 20 నుంచి 25 వరకు సంక్షేమ పథకాల అమలు
- 27 నుంచి మే 2 వరకు పిల్లల భద్రత నో డ్రగ్స్ ప్రచారం
- మే 4 నుంచి 9 వరకు రైతు సంక్షేమం
- 11 నుంచి 16 వరకు విద్యా, ఉపాధి అవకాశాలు
- 18 నుంచి 23 వరకు యువత, క్రీడలకు ప్రోత్సాహం
- 25 నుంచి 30 వరకు మహిళ శిశు సంక్షేమం
- జూన్ 1 నుంచి 12 వరకు పర్యావరణ పరిరక్షణ
- విజయవంతానికి ప్రత్యేక అధికారుల నియామకం
- వెల్లడించిన మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



వివరాలకు
3వ పేజీలో..



- 13 ఏళ్ల సర్వీసు ఉన్నా దళిత ఉద్యోగిపై వేటు?
- కుల వివక్షతో పైఅధికారి వేధింపులు
- అంటరాని వాడిగా చూస్తూ విధుల నుంచి తొలగించాడని బాధితుడి ఆవేదన
- దళితుడిగా పుట్టడమే నేను తప్పా?
- 13 సంవత్సరాలుగా ఇక్కడే పనిచేస్తున్న
- ఎప్పుడూ లేనిది ఇప్పుడే నా వల్ల సమస్యలు వస్తున్నాయా?
- భార్య పిల్లలు ఉన్నారంటూ కాళ్లు పట్టుకున్నా కనికరించలేదని కన్నీటి పర్యంతం
- పైఅధికారి తీరుపై మండిపడుతున్న ఉద్యోగులు

## నేషనల్ పవర్ గ్రిడ్ లో

# కుల చిచ్చు..

**వరంగల్ బ్యూరో, ప్రభాత గమనం :**

దేశం శాస్త్ర సాంకేతిక రంగాల్లో దూసుకుపోతున్నా, అగ్రరాజ్యాల సరసన నిలుస్తున్నా.. కొన్నిచోట్ల ఇంకా కుల వివక్ష అనే భూతం రాజ్యమేలుతూనే ఉంది. సమానత్వం కోసం రాజ్యాంగం కల్పించిన హక్కులు అటకెక్కుతున్నాయి. మేడ్చల్ జిల్లా ఘట్ కేసర్ ఎంఎంసి సర్కిల్ పరిధిలోని ఘనపూర్ నేషనల్ తెర్మల్ పవర్ గ్రిడ్ కార్పొరేషన్ (ఎన్ టి పి సి)లో వెలుగుచూసిన కుల వివక్ష ఉదంతం ఇప్పుడు స్థానికంగా సంచలనం సృష్టిస్తోంది. 13 ఏళ్లుగా నమ్మకంతో పనిచేస్తున్న ఒక దళిత ఉద్యోగిని, కేవలం కులం పేరుతో వేధిస్తూ విధుల్లోంచి తొలగించారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**- బాధితుడి కన్నీటి పర్యంతం..**

ఘనపూర్ సబ్ స్టేషన్‌లో ఎర్రగుట్ట కరుణాకర్ అనే వ్యక్తి 2013 నుండి 13 సంవత్సరాలుగా ఏఎంసీ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నారు. గత ఐదుగురు ఇన్చార్జిల వద్ద ఎంతో క్రమశిక్షణగా పనిచేసిన కరుణాకర్ కు, ఇటీవల కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఇన్చార్జి ఎం. చంద్రశేఖర్ రెడ్డి వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని బాధితుడు ఆరోపిస్తున్నాడు. తాను దళిత (ఎస్సీ మాదిగ) కులానికి చెందిన వాడననే నెపంతో సదరు అధికారి తనను అంటరానివాడిగా చూస్తున్నారని, కనీసం తన చేతితో మంచినీళ్లు కూడా తాగడం లేదని కరుణాకర్ కన్నీరు మున్నీరయ్యాడు.

**- సీనియారిటీకి పాతర.. వివక్షే ప్రాతిపదిక?**

కాంట్రాక్ట్ సంస్థ మారిన తరుణంలో ఉద్యోగుల సంఖ్య తగ్గించాల్సి వస్తే, నిబంధనల ప్రకారం జూనియర్లను తొలగించాలి. కానీ, గత ఆరు నెలల క్రితం చేరిన వారిని కొనసాగిస్తూ, 13 ఏళ్ల అనుభవం ఉన్న తనను తొలగించడం వెనుక కుల వివక్ష తప్ప వేరే కారణం లేదని బాధితుడు ఆరోపిస్తున్నాడు. నాకు భార్య పిల్లలు ఉన్నారు, నా పొట్ట కొట్టొద్దు అని కాళ్లు పట్టుకున్నా కనికరించలేదు అని కరుణాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఈ సబ్ స్టేషన్ లో పనిచేసిన ఐదుగురు ఇన్చార్జిల్లో బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన అధికారులు కూడా తనను ఎంతో గౌరవంగా చూశారని, కానీ ప్రస్తుత అధికారి ప్రవర్తన అత్యంత క్రూరంగా ఉందని కర్ణాకర్, తోటి ఉద్యోగులు తమపై అధికారి చంద్రశేఖర్ పై మండిపడుతున్నారు.

**- అధికారి అరాచకాలపై తిరుగుబాటు**

సదరు అధికారిపై కేవలం కుల వివక్ష ఆరోపణలే కాకుండా, కార్మిక చట్టాల ఉల్లంఘన ఆరోపణలు కూడా వెల్లువెత్తుతున్నాయి. ఉదయం 9 నుండి రాత్రి 8 గంటల వరకు పని చేయించుకుంటూ అదనపు వేతనం (ఓటి) ఇవ్వడం లేదని ఉద్యోగులు ఆరోపించారు. బయోమెట్రిక్ అటెండెన్స్ లేకపోవడం, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించకపోవడంపై కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మహిళా కార్మికులతో భారమైన పనులు (గుంతలు తీయించడం వంటివి) చేయిస్తూ మానసికంగా వేధిస్తున్నారని మహిళలు ప్రతిరోజు తమతో కన్నీరు పెట్టుకుంటూ వేపపోతుంటారని తోటి కార్మికులు ఆరోపిస్తున్నారు.

**- అక్కడ ఉద్యోగులను వేధించినందుకే బదిలీ**

ఘనపూర్ స్టేషన్ ఇంచార్జ్ చంద్రశేఖర్ రెడ్డి గతంలో వరంగల్ లో పనిచేసే సమయంలో తన కింద ఉండే కార్మికులను వేధించడంతో, అక్కడ ఉన్న కార్మికులు తిరుగుబాటు చేసి ధర్నాకు దిగారు దీంతో తక్షణమే స్పందించిన పై అధికారులు, చంద్రశేఖర్ రెడ్డిని ఘనపూర్ సబ్స్టేషన్ ఇన్చార్జిగా బదిలీ చేశారు. ఇక్కడికి వచ్చినప్పటికీ కుల వివక్ష పేరుతో, పై అధికారి అనే పొగరుతో నిత్యం తన కింద పని చేసే నిరుపేద కార్మికులను వేధిస్తున్నాడని కార్మికులు ఆరోపించారు.

**- న్యాయం జరిగే వరకూ పోరాటం..**

సహచర ఉద్యోగికి జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ కార్మికులు నేషనల్ పవర్ గ్రిడ్ గేటు ముందు భారీ ధర్నా చేపట్టారు. ఈ క్రమంలో అధికారి బయటకు వచ్చి తమను బెదిరించారని వారు పేర్కొన్నారు. తక్షణమే హైదరాబాద్ రీజనల్ ఆఫీస్ ఉన్నతాధికారులు స్పందించి, విచారణ జరిపి కరుణాకర్‌ను విధుల్లోకి తీసుకోవాలని, కుల వివక్షకు పాల్పడుతున్న అధికారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తోటి ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# కార్మికులకు ఉరితాళ్లుగా లేబర్ కోడ్ లు

- వెంటనే కేంద్రం ఎత్తివేయాలి
- ఏఐటీయూసీ మండల కార్యదర్శి మంద భాస్కర్



కేసముద్రం ఏప్రిల్ 1(ప్రభాత గమనం):
నాలుగు లేబర్ కోడ్ లు కార్మికులకు ఉరితాళ్లుగా మారాయని ఏఐటీయూసీ మండల కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు.బుధవారం నాడు కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో ఎఐటియుసి అనుబంధం ట్రాన్స్పోర్ట్ హమాలి యూనియన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంద భాస్కర్ మాట్లాడుతూ..బ్రిటిష్ కాలంలోనే కార్మికులకు హక్కులు కావాలని అనేక పోరాటాలు చేయడం ద్వారా కార్మికులకు హక్కులు, చట్టాలు ఏర్పడ్డాయి అన్నారు. కేంద్రంలోని బిజెపి సర్కార్ కార్పొరేట్ బడా పారిశ్రామిక శక్తులకు అనుకూలంగా ఉండే విధంగా కార్మిక చట్టాలను సవరించి నాలుగు కోడ్ లు గా విభజించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరించే విధానాల వల్ల కార్మికులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. కార్మికుల శ్రమను కారు చౌకగా దోచుకునేందుకే చట్టాలను సవరించిందన్నారు. ఇప్పటికే బీజేపీ పాలిత రాష్ట్రాలలో 8 గంటల పని దినాన్ని 12 గంటల పని దినాలుగా మార్చిందన్నారు. ఈ విధానం బిజెపి సర్కార్ కార్మికుల త్యాగాలను, పోరాటాలను కించపరచడమేనన్నారు. ఒకవైపు నిత్యవసర సరుకులు ధరలు ఆకాశాన్ని అంటుతుంటే కార్మికుల యొక్క రెట్లు దానికి అనుకూలంగా పెరగడం లేదని విమర్శించారు. హమాలీ కార్మికుల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేస్తున్న హమాలీలను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు నల్గొండ వెంకన్న, ఎస్కే మౌలానా, ఉప్పలయ్య, వెంకన్న,పాషా, పయ్యావుల వెంకన్న, జిలాని తదితరులు పాల్గొన్నారు.

# మంగపతికి ఘన నివాళి



గార్ల ఏప్రిల్ 1(ప్రభాత గమనం):
దోపిడీ, పీడన లేని సమసమాజం కోసం ఆహోర్నిశలు పోరాడిన నిస్వార్ధ నాయకుడు ఐతపు మంగపతి రావు అని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ కొనియాడారు. బుధవారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో మండల పార్టీ నిర్మాతలలో ఒకరైన మంగపతి రావు వర్ధంతిని పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వి. వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ..మంగపతి రావు జీవితం నేటి తరం నాయకులకు ఆదర్శమని పేర్కొన్నారు. ఆయన బ్రాహ్మణ కుటుంబంలో జన్మించి, ఉన్నత విద్యనభ్యసించినా.. చిన్నతనం నుండే అభ్యుదయ భావాలతో అణగారిన వర్గాలు, కార్మికులు, రైతుల కోసం తన జీవితాన్ని అంకితం చేశారు. పేదరికం వల్ల చదువుకు దూరమైన వారి కోసం స్వచ్ఛందంగా హాస్టల్ ఏర్పాటు చేసి, ఎంతో మందిని విద్యావంతులుగా తీర్చిదిద్దారు. అందుకే అందరూ ఆయనను ప్రేమతో 'సార్' అని పిలుచుకునేవారని గుర్తుచేశారు. హమాలీ కార్మికులు, వ్యవసాయ కూలీల సమస్యలపై ఆయన చేసిన పోరాటాలు చిరస్మరణీయం. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద, ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను సమీకరించి పోరాడటమే మంగపతి రావుకు ఇచ్చే నిజమైన నివాళులని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల నాయకులు ఎ. వీరాస్వామి, ఎం. నాగమణి, ఐ. గోవింద్, కె. ఈశ్వర్ లింగం, సిహెచ్. ఎల్లయ్య, టి. రమా, బి. ఉపేందర్ రెడ్డి, జె. సత్యం, వి. కొండయ్య, ఎ. అప్పిరెడ్డి, మల్లయ్య, సర్వర్, ప్రవీణ్, ఎస్.కె. బాజీ, జి. వీరభద్రం, ఇస్తారి, నాగేశ్వరరావు, పద్మ, సుజాత, నాగమణిలతో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

# గ్రామసభలకు అన్ని ఏర్పాట్లు..

- మార్చి 6 నుంచి 15 వరకు పరిశుభ్రత..
- ఏప్రిల్ 6 నుంచి 11 వరకు ఆరోగ్యం...
- 13 నుంచి 18 వరకు రోడ్డు భద్రత అరైవ్ అలైవ్
- 20 నుంచి 25 వరకు సంక్షేమ పథకాల అమలు
- 27 నుంచి మే 2 వరకు పిల్లల భద్రత నో డ్రగ్స్ ప్రచారం
- మే 4 నుంచి 9 వరకు రైతు సంక్షేమం
- 11 నుంచి 16 వరకు విద్యా, ఉపాధి అవకాశాలు
- 18 నుంచి 23 వరకు యువత, క్రీడలకు ప్రోత్సాహం
- 25 నుంచి 30 వరకు మహిళ శిశు సంక్షేమం
- జూన్ 1 నుంచి 12 వరకు పర్యావరణ పరిరక్షణ
- విజయవంతానికి ప్రత్యేక అధికారుల నియామకం
- వెల్లడించిన కలెక్టర్ స్నేహ శబరీష్




మహబూబాబాద్ ఏప్రిల్ 1(ప్రభాత గమనం): బుధవారం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ కె. అనిల్ కుమార్,సంబంధిత అధికారులతో కలిసి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం అమలు, గ్రామసభల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో విజయవంతం చేయడం కోసం జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక ప్రణాళిక రూపొందించి అధికారులను నియమించి పకడ్బందీగా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ఆమె అన్నారు.

నేడు (అనగా) ఏప్రిల్ 2 న జిల్లాలోని గ్రామపంచాయతీలు, మున్సిపల్ పరిధిలలో ప్రజా పాలన ప్రజల భాగస్వామ్యం పెంపు,

ప్రభుత్వ పథకాల అమలు పై చర్చ, లబ్ధిదారుల అభిప్రాయాల సేకరణ, గ్రామ అభివృద్ధి అవసరాల గుర్తింపు, గ్రామ సమస్యల గుర్తింపు పరిష్కారం చర్యలపై చర్చ, పథకాల అమలులో పారదర్శకత పెంపు, లపై అందరిని భాగస్వామ్యులు చేస్తూ గ్రామసభ నిర్వహించి గ్రామ, వార్డు, పట్టణ సమగ్ర నివేదిక రైతు భరోసా పథకం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, మహాలక్ష్మి పథకం, 500 గ్యాస్ సిలిండర్, సెనరకం వడ్ల కొనుగోళ్లకు బోనస్ , చేయూత పెన్షన్లు, గృహజ్యోతి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పంపిణీ, కల్యాణ లక్ష్మి , షాదీ ముబారక్, కొత్త రేషన్ కార్డుల పంపిణీ, కొత్త పథకాలు, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం, ఇంటర్మీడియట్ వరకు అల్పాహారం, మధ్యాహ్న భోజనం పథకం, దివ్యాంగులైన ఇంటర్మీడియట్ విద్యార్థులకు రెట్రో ఫిటైడ్ మోటర్ రైజ్డ్ వాహనాల పంపిణీ, తదితర సమగ్ర నివేదిక చదివి వినిపించి తీర్మానాలు చేయడం జరుగుతుందన్నారు,.

జిల్లాలోని (482) గ్రామపంచాయతీలు, (5) మున్సిపల్ పరిధిలలో గ్రామసభల నిర్వహణ కోసం జిల్లా స్థాయి ప్రత్యేక అధికారులను నియమించి ఘనంగా కార్యక్రమాలను విజయవంతం చేయడం కోసం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

జిల్లాలోని ప్రజలు ఈ గ్రామ సభలలో పాల్గొని మీ భాగస్వామ్యం మీ హక్కు, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు పూర్తి సమాచారం తెలుసుకోగలరని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలను అందించడం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అందులో భాగంగానే జిల్లాలోని ప్రతి యూనిట్ల వారిగా లబ్ధిదారులను గుర్తించి పారదర్శకంగా పథకాలను అమలుపరచడం కోసం జిల్లా యంత్రాంగం ముందుకు సాగుతుందని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జెడ్పి సీఈవో పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్ పాల్గొన్నారు.

# పొంగులేటిపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు




గార్ల ఏప్రిల్ 1(ప్రభాత గమనం): తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను గార్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. బుధవారం స్థానిక మండల కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు బిఆర్ఎస్ నేతల తీరుపై నిప్పులు చెరిగారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తాళ్లపల్లి కృష్ణ గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు గుండా వెంకట్ రెడ్డి, జాతీయ శ్రీ శక్తి అవార్డు గ్రహీత శంషాద్ బేగం మాట్లాడుతూ.. ఒక సామాన్య కార్యకర్త స్థాయి నుండి నేడు రాష్ట్రస్థాయి అగ్ర నాయకుడిగా ఎదిగిన పొంగులేటిపై అర్థం లేని విమర్శలు చేయడం అవివేకమని పేర్కొన్నారు.2012 నుండి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒక్కో మెట్టు ఎక్కుతూ, తన సేవా కార్యక్రమాల ద్వారా రాష్ట్ర ప్రజల గుండెల్లో 'జననాయకుడిగా' పొంగులేటి స్థానం సంపాదించుకున్నారని తెలిపారు. ఆయన ఎదుగుదలను చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ నేతలు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. విమర్శలు చేసే ముందు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆత్మవిమర్శ చేసుకోవాలని, తక్షణమే తమ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రజాదరణ పొందుతున్న నాయకుడిపై బురదజల్లే ప్రయత్నం చేస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ కన్వీనర్ బాపనపల్లి సుందర్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు షేక్ యాకూబ్ పాషా, కోలా కుమార్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు గట్టు సాయన్న, పిల్లల మర్రి వీరస్వామి, సర్వీస్ నాయక్, కోలా రుత్విక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# హెల్మెట్ తో ప్రయాణం సురక్షితం

## - డోర్నకల్ సిఐ చంద్రమౌళి

డోర్నకల్ ఏప్రిల్ 1(ప్రభాత గమనం): హెల్మెట్ తో ప్రయాణం సురక్షితం అని ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని సిఐ చంద్రమౌళి అన్నారు. బుధవారం నాడు 13వ వార్డులోని ప్రజలకు హెల్మెట్ ధరించాలని అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రణాళికలలో భాగంగా రోడ్డు పై ప్రయాణించే వాహనదారులు హెల్మెట్ ధరించాలని తెలిపారు.అలాగే కొంతమంది యువకులకు హెల్మెట్లను అందించారు. హెల్మెట్ ప్రయాణం చాలా సురక్షితమని ప్రయాణ సమయంలో అనుకొని సంఘటనలు ఏదైనా జరిగిన తలకు హెల్మెట్ రక్షణ కవచంలా పనిచేస్తుందని తెలిపారు.హెల్మెట్ ప్రాణ హానిని నివారిస్తుందని చెప్పారు. అందుకే 13వ వార్డులో సుమారు వందకు పైగా బైకులు ఉన్నాయని వారూ కచ్చితంగా హెల్మెట్ లేనిది ప్రయాణించరాదని సూచించారు. ఏప్రిల్ 2వ తేదీ నుంచి కచ్చితంగా హెల్మెట్ తో ప్రయాణం చేయాల్సిందేనని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సువర్ణ, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు యల్లావుల హరికృష్ణ,కాంగ్రెస్ నాయకులు మాదా శ్రీనివాస్, మల్లం అనిల్, కౌన్సిలర్లు గారా రమేష్, రామకోటి వీరన్న, మరియు 13వ వార్డు ప్రజలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# మూఢనమ్మకాలను రూపుమాపాలి

- కేసముద్రం ఎస్ఐ-2 నరేష్
- పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ కళాజాతి ప్రదర్శన

కేసముద్రం ఏప్రిల్ 1(ప్రభాత గమనం): మూఢనమ్మకాలను రూపుమాపాలని కేసముద్రం సెకండ్ ఎస్ఐ నరేష్ అన్నారు.బుధవారం కేసముద్రం మున్సిపాలిటీ విలేజ్ కేసముద్రంలో కేసముద్రం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కళాజాతి ప్రదర్శన కార్యక్రమంలో భాగంగా విలేజ్ కేసముద్రం ప్రజలకు మూఢనమ్మకాలు, మహిళలపై అత్యాచారాలు, వేధింపులు,డయల్ 100, తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కేసముద్రం ఎస్సై నరేష్ మాట్లాడుతూ..ప్రతి ఒక్కరు తప్పనిసరిగా, సిసి కెమేరాలు, హెల్మెట్ ధరించాలి,సైబర్ నేరాలు, గంజాయి, ఆన్లైన్ గేమింగ్ , మహిళలు, చిన్నారుల రక్షణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అపరిచిత వ్యక్తులు, అనుమానిత వ్యక్తులు కనిపిస్తే డయల్ 100 కు సమాచారం ఇచ్చి సమీప పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో, కేసముద్ర విలేజ్ వార్డు కౌన్సిలేర్స్ వేముల భారతి శ్రీనివాస్, కనుకుల సుభద్ర రాంబాబు, కానిస్టేబుల్, మహేందర్, హాలీమ్, కళాజాతి బృంద సభ్యులు, వడ్లకొండ

గురువారం
02.04.2026
www.prabhatagamanam.com

ప్రభాత గమనం
తెలుగు దినపత్రిక

# హెచ్ఐవిని నివారించాలి

**డీఎంహెచ్ఓ డా.బి.రవి రాథోడ్**



మహబూబాబాద్ ఏప్రిల్ 1(ప్రభాత గమనం): జిల్లాలో హెచ్ఐవి ఎయిడ్స్ నివారణ, చికిత్స మరియు అవగాహన కార్యక్రమాల పురోగతిపై బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో హెచ్ఐవి పరీక్షలు,ఏఆర్టీ సెంటర్ల సేవలు, గర్భిణీ స్త్రీలకు హెచ్ఐవి స్క్రీనింగ్, మరియు హెచ్ఐవి వ్యాప్తిని నివారించడానికి తీసుకుంటున్న చర్యలపై సమగ్రంగా చర్చించారు.అనంతరం జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ మాట్లాడుతూ..హెచ్ఐవి నివారణలో అవగాహన ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరూ సురక్షిత జీవన విధానాలను పాటించాల్సిన అవసరం ఉందని తెలిపారు. గర్భిణీ స్త్రీలకు తప్పనిసరిగా హెచ్ఐవి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి తక్షణ చికిత్స అందించాలని అధికారులకు ఆదేశించారు.లింక్ వర్కర్స్, సర్వోదయ స్వచ్ఛంద సంస్థ, కోఆర్డినేటర్స్, సమన్వయంతో పనిచేసి హెచ్ఐవి కేసుల గుర్తింపు, చికిత్సలో శ్రద్ధ వహించాలని సూచించారు. అలాగే, యువతలో అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ అర్జున్, క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ జ్యోతి, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కె ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ కె.వి.రాజు, నీలిమా శ్వేత,ఆశోక్, సారంగం సిఎస్ఓ, సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్ ,కౌన్సిలర్స్ పాల్గొన్నారు.

# ముగిసిన జిల్లా స్థాయి స్పోర్ట్స్ స్కూల్ ఎంపికల



మహబూబాబాద్ ఏప్రిల్ 1(ప్రభాత గమనం): జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎన్.టి.ఆర్ స్టేడియంలో నిర్వహించిన తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ జిల్లా స్థాయి ఎంపిక పోటీలు ఉత్సాహంగా జరిగాయి. ఈ పోటీలకు 18 మండలాల నుంచి 121 మంది విద్యార్థులు హాజరై పోటీలలో పాల్గొన్నారని జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి డా.ఓలేటి జ్యోతి తెలిపారు.ఈ సందర్భంగా అధికారి మాట్లాడుతూ..తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్లో నాలుగవ తరగతి ప్రవేశం పొందేందుకు మూడవ తరగతి చదువుతున్న బాలబాలికలకు వివిధ అంశాల్లో 9 రకాల పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులకు ఎత్తు, బరువు, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్, వర్టికల్ జంప్, మెడిసిన్ బాల్ త్రో, షటిల్ రన్, 800 మీటర్ల పరుగు పందెం పోటీలు నిర్వహించి, వారి ప్రతిభ ఆధారంగా మార్కులు కేటాయించామన్నారు. ఈ పోటీలలో జిల్లా స్థాయిలో ఎంపికైన 10 మంది బాలికలు, 10 మంది బాలురకు ఏప్రిల్ 27 నుంచి హకీంపేట క్రీడా ప్రాంగణంలో జరిగే రాష్ట్ర స్థాయి ఎంపిక పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.



# సీసీ కెమెరా నిఘాలో చిన్న బంజారా

గార్ల ఏప్రిల్ 1(ప్రభాత గమనం ): గార్ల మండలం చిన్న బంజారా గ్రామ పంచాయతీ పరిధిలోని కెలోత్ తండా, కట్టుకుంటా తండాలలో బుధవారం సిసి కెమెరాలను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి స్థానిక ఎస్సై సాయికుమార్ పాల్గొని మాట్లాడుతూ..గ్రామంలో ఏమైనా దొంగతనాలు లేదా రోడ్డుపై జరిగే ప్రమాదాలను చేసిన వ్యక్తులను గుర్తించడంలో ఇది ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీస్లతో సమానమన్నారు. సి సి కెమెరాలు ఏర్పాటు చేసిన గ్రామస్తులను అభినందించారు.ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలన్నారు. మైనర్లకు టూ వీల్లర్లు ఇవ్వరాదని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోతిలాల్,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యుడిపై దాడి చేసిన వ్యక్తి అరెస్ట్

నర్సంపేట, ప్రభాత గమనం : వైద్యుడిపై దాడి చేసిన వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు నర్సంపేట టౌన్ సీఐ శ్రీనివాస్ తెలిపారు.బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. నర్సంపేట పట్టణంలోని వరంగల్ రోడ్డులో ఉన్న వేద స్కానింగ్ సెంటర్లో విధులు నిర్వహిస్తున్న డాక్టర్పై దాడి చేసిన వ్యక్తిని నర్సంపేట పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు. గత నెల ఫిబ్రవరి 19 న నర్సంపేట పట్టణానికి చెందిన వైద్యుడు ములుగు సతీష్ రిఫర్ చేసిన ఒక యువతికి వేద స్కానింగ్ సెంటర్లో స్కానింగ్ నిర్వహించి రిపోర్టు ఇచ్చారు. అయితే ఆ రిపోర్టు తప్పుగా ఇచ్చారని ఆరోపిస్తూ మార్చి 22 న ఆ యువతి కుటుంబ సభ్యులు నలుగురు కలిసి స్కానింగ్ సెంటర్కు వచ్చి డాక్టర్పై దాడి చేశారన్నారు. ఈ ఘటనకు సంబంధించి దాడి చేసిన వ్యక్తి మోడెం విద్యాసాగర్ను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించినట్లు వివరించారు. వైద్యులపై దాడులు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు.

# లేబర్ కోడ్ లు రద్దు చేయాలి

**సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్**

గార్ల ఏప్రిల్ 1(ప్రభాత గమనం): కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కేంద్ర కార్మిక సంఘాల జేఏసీ ఇచ్చిన బ్లాక్ డే పిలుపులో భాగంగా బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూ సెంటర్ లో కండ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకొని, నల్ల జెండాలు చేత పట్టుకొని రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు,సిపిఎం అనుబంధ ప్రజా సంఘాల నాయకులు కె. ఈశ్వర్ లింగం,ఏ వీరాస్వామి, వి వెంకటేశ్వర్లు,ఎం నాగమణి, సిహెచ్.ఎల్లయ్య,బి. ఉపేందర్ రెడ్డి,జె.సత్యం,జి.వీరభద్రం, వి. కొండయ్య,బాజీ,ఇస్తారి,సర్వర్,మల్లయ్య,ప్రవీణ్, పద్మ, సుజాత, అప్పిరెడ్డి,సర్వయ్య,కోటయ్య, సాయి,బి. సర్వయ్య,లక్ష్మి , సుజాత, ఆల్ హమాలీ యూనియన్ కార్మికులు ఉన్నారు.



printed, Published and Owened by PANDULA RAVICHANDER at H.NO 1-67/16/B/R NTR NAGAR COLONY KESAMUDRAM VILLEGE, MAHABUBABAD, TELANGANA, 506001. Editor. P. Ravichander★Email:www.prabhatagamanam.com ★ RNI NO TELTEL/2022/83842. cell: 7780470374